సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వీవో, వీవోఏలు లక్ష్యాలను సాధించాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 16 : వీవోలు, వీవోఏలు తమ లక్ష్యాలను నెరవేర్చి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. మంగళవారం మండలంలోని శివునిపల్లిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్ని మహిళా సంఘాలున్నాయి, ఎంత వరకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇప్పించారు అని అడిగి తెలుసుకున్నారు. తీసుకున్న రుణాలను తిరిగి చెల్లిస్తున్నారా, మహిళల ఆర్థికాభివృద్ధికి ఎలాంటి యూనిట్లు ఇప్పించారని వివరాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి సీసీలు, వీవోలు, వీవోఏలు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇప్పించడంతోపాటు వాటిని తిరిగా చెల్లించేలా కృషి చేయాలన్నారు. ప్రతి మండలంలో మహిళా సమాఖ్య భవనాల ఏర్పాటుకు కృషి చేస్తానని శ్రీహరి తెలిపారు. వీవో, వీవోఏలకు వేతనాలు పెంచాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. వానకాలంలో ధాన్యాన్ని మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీఆర్‌డీఏ పరిధిలోని పీడీ నుంచి కమ్యూనిటీ కో ఆర్డినేటర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఎమ్మెల్యే కడియం కోరారు. ఆఫీసులో కూర్చుంటూ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగాలు పోతాయని, జాగ్రత్తగా పనిచేయాలన్నారు.

మహిళల ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంపు : కడియం కావ్య

మహిళా సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వీవో, వీవోఏలతోపాటు సభ్యులకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వారు ఆరోగ్యంగా ఉండేలా చూస్తానని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. ఇంటితోపాటు గ్రామాలను చక్కదిద్దే శక్తి మహిళలకు ఉందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో, పీడీ మొగిలప్ప, అడిషనల్ పీడీ శ్రీనివాస్, ఏసీపీ భీంశర్మ, డీపీఎంలు సమ్మక్క, వరలక్ష్మి, వినీత, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో హామీన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి పంతం శ్రీనివాస్, తండ్రి: కొమురయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా-రిజిష్ట్రార్ వరంగల్, సబ్-రిజిష్ట్రార్ జనగాం వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ జనగాం, మండల పరిషత్ దేవురుప్పుల, గ్రామపంచాయతీ బోర్డు కడవెండి, కడవెండి గ్రామ శివారులో గల ఇల్లు ఇ.నెం. 6-51A2గా నమోదైయున్నట్టి ఇంటి విస్తీర్ణం: 142.00 చ.గ.లు సరియగు 118.73 చ.మీ.లులో ఏ.సి.సి. కట్టుబడి విస్తీర్ణం 192.00 చ.అ.లు, నిర్మించిబడినట్టి ఇల్లు రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరం: 20 అడుగుల రోడ్డు, దక్షిణం: 10 అడుగుల రోడ్డు, తూర్పు: పడమటింటి అంజయ్య గారి ఇల్లు, పడమర: 20 అడుగుల రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో హామీన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి జనగాం యాకన్న, తండ్రి: కి.శే.లు సోమనర్సయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

గ్రామపంచాయతీ : లక్ష్మక్కపల్లి, ఇ.నెం. 2-91కు చెందిన విస్తీర్ణం 214.00 చ.గ.లు సరియగు 178.90 చ.మీ.లు ఖాళీస్థలంఓ నిర్మితమైన ఆర్.సి.సి. ఇల్లు కట్టుబడి 600 చ.అ.లు హద్దులు: తూర్పు: గ్రామపంచాయతీ సీసీ రోడ్డు, పడమర: దయ్యాల అంజయ్య గారి ఖాళీ స్థలం, ఉత్తరం: మారుపాక సుదుష్టమ్మ గారి ఇల్లు, దక్షిణం: గ్రామపంచాయతీ సీసి రోడ్డు. హద్దులుగా గల ఆర్.సి.సి. ఇల్లు మరియు ఖాళీస్థలం గ్రామము: లక్ష్మక్కపల్లి, గ్రామ పంచాయతీ లక్ష్మక్కపల్లి, రెవెన్యూ మండలం, కొడకండ్ల జనగాం, జిల్లా వ. జిల్లా ప్రజాపరిషత్తు కొడకండ్ల సబ్‌రిజిస్ట్రారు, వరంగల్ జిల్లా రిజిస్ట్రారు గారి పరిధిలో ఉన్నది.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **MOHAMMED SHARUK KHAN** S/o **MOHAMMED PULATH KHAN** (New Name) Previously called **SHAKE SHARUF KHAN** S/o **POLATH KHAN SHAKE** (Old Name) Age: 26 yrs, Occ: Coolie & R/o H.No. 7-146, Vill: Ghanpur (M), Ghanpur (M) Mandal of Jayashankar District T.S., India Solemnly declare.

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం

- చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య
- 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట'లో టీచర్లు

స్టేషన్‌ఘన్‌పూర్ : ఇప్పగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

బచ్చన్నపేట, జూలై 16 : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. బచ్చన్నపేట అంజయ్యనగర్, పడమటికేశ్వాపూర్‌లో అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, బడిఈడు పిల్లలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మూడేళ్లున్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని వారు కోరారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, దీనిని వినియోగించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, ప్రేమలత, ఉపాధ్యాయులు కరుణాకర్, ఏఎన్‌ఎం జ్యోతి, పంచాయతీ కార్యదర్శి నరేశ్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలని అంగన్‌వాడీ టీచర్ ఎం హైమావతి కోరారు. మంగళవారం మండలంలోని చిన్నమాడూరులో ఏఎన్‌ఎంలు, చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. హైమావతి మాట్లాడుతూ మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో నర్సమ్మ, లలిత, ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : అంగన్‌వాడీ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి పిలుపునిచ్చారు. మండలంలోని వనపర్తిలో మంగళవారం జరిగిన అమ్మమాట-అంగన్‌వాడీబాటలో ఆమె మాట్లాడారు. మండలంలో 50 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయని, వీటిద్వారా చిన్నారులకు ఆటపాటలతో విద్య నందించడంతోపాటు పౌష్టకాహారాన్ని అందిస్తున్నామని వివరించారు. ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలకు ఒకపూట సంపూర్ణ భోజనాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ , పంచాయతీ కార్యదర్శి నీరజ, అంగన్‌వాడీ టీచర్లు గంగ, ఉమ, రేణుక పాల్గొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు సావిత్రి, రాణి, ఇందిర,విజయలక్ష్మి, కళ్లెంలో గౌసియా, బండ్లగూడెంలో కోటేశ్వరి, నవాబుపేటలో రమాదేవి, ప్రభావతి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : ప్రైవేటుకు దీటుగా అంగన్‌వాడీ సెంటర్లో చిన్నారులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇప్పగూడెం, సముద్రాల, అక్కపల్లిగూడెంలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. సూపర్‌వైజర్ వనజ, టీచర్లు విజయ, ఉపేంద్ర, మంజు ల, రేణుక, పార్వతి, రజిత, లలిత, ఏఎన్‌ఎం రాజ్యలక్ష్మి, తల్లులు, కిశోర బాలికలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : పడమటిశ్వాపూర్‌లో చిన్నారులతో అంగన్‌వాడీ టీచర్లు

దేవరుప్పుల : చిన్నమడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న టీచర్లు

లింగాలఘనపురం : వనపర్తిలో మాట్లాడుతున్న సీడీపీవో రమాదేవి

అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపల్లి, జూలై 16 : మండలంలోని ఖిలాషాపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టు ఖాళీగా ఉందని ప్రత్యేక అధికారి ఎం సునీత తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేస్తామన్నారు. ఆసక్తిగల వారు కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణులై, మండలానికి చెందిన వారై ఉండాలని సూచించారు. ఈ నెల 19సాయంత్రం నాలుగు గంటలలోపు దరఖాస్తులను పాఠశాలలో అందించాలన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

రికార్డులను పరిశీలిస్తున్న హరిశ్‌రాజ్

రఘునాథపల్లి, జూలై 16 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో హరిశ్‌రాజ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దవాఖానలో సదుపాయాలు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో ప్రజలు రోగాల బారిన పడకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీలో మందులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి కమల్‌హాసన్, విష్ణువర్ధన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్ : వానకాలం సీజన్‌లో వ్యాధుల నియంత్రణకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్ కోరారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. దవాఖానలోని వార్డులు, మందులను, ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దవాఖాన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.

మాజీ జడ్పీటీసీ రాంబాబుకు శుభాకాంక్షలు

రాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రఘునాథపల్లి, జూలై 16: మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు రాంబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ మాజీ అధ్యక్షుడు నాగర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాంబాబు పేద కుటుంబం నుంచి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు బొల్లం అజయ్, రైస్‌మిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బెలిదె వెంకన్న, నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, మేకల నరేందర్, పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేశ్, లోనె శ్రవణ్, సుల్తాన్ నర్సింహారెడ్డి, నీలం యువరాజ్, రాసమల్ల కొంరయ్య, గాదె రమేశ్ పాల్గొన్నారు.

బుగులు వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

చిల్పూరు, జూలై 16 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామివారికి మంగళవారం అష్టాదశ పాద పద్మారాధన పూజలు చేశారు. తిరుపతిలో నిర్వహించినట్లుగా 108 బంగారు పుష్పాలతో అర్చకులు కొలిచారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, దేవస్థాన మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సంగోజు మోహన్‌చారి-శంకరలక్ష్మీ దంపతులు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

సైబర్ మోసంతో రూ.96వేలు స్వాహా

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 16 : సైబర్‌గాళ్ల మోసానికి ఓ వ్యక్తి తన బ్యాంకు ఖాతాలో నుంచి రూ.96 వేలు పోగొట్టుకున్న ఉదంతం మండలంలోని తాటికొండలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. తాటికొండకు చెందిన పోకల రాజేశ్‌కు ఈ నెల 15న వాట్సాప్‌లో ఓ మెసేజ్ వచ్చింది. పరిశీలించగా ఓ లింకు రావడంతో దానిని క్లిక్ చేశాడు. దీంతో రాజేశ్ బ్యాంకు ఖాతాలోని రూ.96 వేల నగదు గుర్తు తెలియని వ్యక్తి ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. జరిగిన మోసాన్ని ఆలస్యంగా తెలుసుకున్న బాధితుడు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

కుక్కల దాడిలో పలువురికి గాయాలు

భయాందోళనలో వావిలాల వాసులు

పాలకుర్తి, జూలై 16: మండలంలోని వావిలాలలో సోమవారం రాత్రి కుక్కలు దాడి చేయడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో అనపర్తి సోమక్క, కస్తూరి సంపత్, అనపర్తి రామానుజం, గద్దల ఎల్లమ్మ గాయపడ్డారు. దీంతో బాధితులు దవాఖానకు వెళ్లి చికిత్స చేయించుకున్నారు. వావిలాలలో కొద్ది రోజులుగా పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయి. దీంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. పాలకుర్తి, గూడూరుతోపాలు పలు గ్రామాల్లో బైక్‌లపై వెళ్తున్న వారిపై దాడి చేస్తున్నాయని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.

మృతుడి కుటుంబానికి చేయూత

బచ్చన్నపేట, జూలై 16 : మండలంలోని నారాయణపూర్‌లో ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన జంగిటి స్వామి కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు జంగిటి విద్యానాథ్ రూ.5వేలు ఆర్థిక సాయంతోపాటు 50 కిలోల బియ్యాన్ని అందించారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ సాయం అందించారు. మాజీ సర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ జంగిటి నరేశ్, ఉపాచారి, రాములు, పరాంకుశరావు, సిద్ధులు, మురళి, కరుణాకర్, పరిదె శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలుడి మృతిపై విచారణ

నెక్కొండ, జూలై 16 : మండలంలోని ముదిగొండలో ఆర్ఎంపీ చేసిన వైద్యం వికటించి పదేళ్ల బాలుడు మృతి చెందడంపై తెలంగాణ వైద్య మండలి విచారణకు ఆదేశించగా అధికారులు మంగళవారం విచారణ జరిపారు. నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్, వైద్యాధికారి సుమన్, వైద్యసిబ్బంది బాలుడి ఇంటికి వెళ్లి తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించారు. మణిదీప్ అనారోగ్యానికి గురికాగా హాస్టల్ నుంచి నాలుగు రోజుల క్రితం ఇంటికి తీసుకువచ్చి ఆర్ఎంపీ మేకల అశోక్ వద్ద వైద్యం చేయించానని, ఆ తర్వాత ఎంజీఎం దవాఖానకు తరలించినా బతుకలేదని తెలిపారు. కుక్కకాటుకు చికిత్స పొందాడనడంలో వాస్తవం లేదని పేర్కొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి : కలెక్టర్

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ, జూలై 16 (నమస్తే తెలంగాణ) : సమాజంలో ధర్మ పరిరక్షణకు, ప్రజల ఐక్యతకు ప్రతీకగా మొహర్రం, తొలి ఏకాదశి పండుగలు నిలుస్తాయని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పండుగల సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కర్బలా యుద్ధంలో వీరోచిత పోరాటం చేసిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ధైర్యసాహసాలు, నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల మొహర్రం అన్నారు. ముస్లింలు, హిందువులు కలిసి నిర్వహించే పీరీల వేడుకలు మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన తెలిపారు. సమాజంలో ధర్మం, సత్యం, న్యాయం, మానవీయ విలువల పరిరక్షణకు కృషి చేసిన ఇమామ్ త్యాగం, సహనాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. తెలు గు పండుగలకు తొలి ఏకాదశి ఆది పండుగ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఏడాది పొడవునా ఉండే 24 ఏకాదశుల్లో అషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగా పరిగణిస్తారన్నారు. ఈ పర్వదినాన్ని ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

బీజేపీ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

పాలకుర్తి, జూలై 16 : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో కమిటీని నియమించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా పెనుగొండ సోమేశ్వర్, మారం రవికుమార్, వేల్పుల దేవరాజు, ఉపాధ్యక్షులుగా బోనగిరి శ్రీను, సమ్మయ్యచారి, నూనావత్ శంకర్, ఈర్ల రాజు, కార్యదర్శులుగా పిట్టల సైదులు, గుగ్గిల్ల ముకుందం, గుగ్గిల సురేశ్, వినయ్, కార్యవర్గ సభ్యులుగా చల్లా వినయ్, రాజునాయక్, అనగండ్ల వెంకన్న, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మామిండ్ల వెంకన్న, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా లకావత్ రవి, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా లకావత్ సుజాత, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా కుదురు మహేందర్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా ఎండీ నజీర్ ,దళిత మోర్చా అధ్యక్షుడిగా కొడిశాల యాదగిరి, యువమోర్చా అధ్యక్షుడిగోనె అమరేందర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు.

టీచర్ల వర్క్ అడ్జెస్ట్‌మెంట్ నిలిపివేయాలి

డీఈవోకు టీపీటీఎఫ్ వినతి

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జనగామ, జూలై 16 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో ఉపాధ్యాయుల పని సర్దుబాటు (వర్క్ అడ్జెస్ట్‌మెంట్) చేయాలనే నిర్ణయాన్ని నిలిపివేసి, టీచర్ల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించాలని టీపీటీఎఫ్ ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అధికారి రాముకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మంగళవారం డీఈవోను కలిసి సమస్యలను వివరించారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో మండల విద్యాధికారులు, నోడల్ అధికారులు ఉపాధ్యాయుల పని సర్దుబాటును నిబంధనలకు విరుద్ధంగా చేసేందుకు యత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రాతిపదిక లేకుండా విద్యా వ్యాప్తికి, విద్యా ప్రమాణాలు అభివృద్ధికి విఘాతం కలిగించేలా చేసే నిర్ణయాలను నిలిపివేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ రాజు, ఉపాధ్యక్షులు ఎండీ అంకుశావళి, జిల్లా కార్యదర్శులు కె.శ్రీరామ్, కనకయ్య డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన బదిలీలు, ప్రమోషన్లలో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఉపాధ్యాయులను కేటాయించారన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మాత్రమే ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసి, కొన్ని పోస్టులు హైడ్ చేశారని, ఇప్పుడు అరకొరగా ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల నుంచి కొందరిని మళ్లీ సర్దుబాటులో ఉన్నత పాఠశాలలకు, ప్రాథమికోన్నత పాఠశాలలకు కేటాయించడం వల్ల ప్రాథమిక పాఠశాలల్లో టీచర్ల కొరత ఏర్పడుతుందన్నారు. సర్దుబాటుకు బదులు ఉపాధ్యాయుల అవసరం ఉన్న చోట డీఎస్సీ ద్వారా నియామకాలు జరిగే వరకు విద్యా వలంటీర్లను నియమించాలని వారు కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, ఫొటోగ్రాఫర్లు

ఫొటో ఎక్స్‌ఫో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ

నర్మెట, జూలై 16 : ఈ నెల 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో జరిగే ఫొటో ఎక్స్ ఫో ఎగ్జిబిషన్ పోస్టర్‌ను మంగళవారం తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో ఫొటోగ్రాఫర్లు అప్‌డేట్ కావాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కోశాధికారి వలబోజు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వలబోజు రమేశ్, గౌరవాధ్యక్షుడు కొంపెల్లి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్, మండల ఉపాధ్యక్షుడు బొడికె వినోద్‌కుమార్, కంతి చరణ్‌కుమార్, లక్ష్మణ్, రాజు, మహేశ్, అనిల్, శ్రీకాంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నియంత్రించాలి

జిల్లా సంక్షేమ అధికారి జయంతి

జనగామ, జూలై 16 (నమస్తే తెలంగాణ) : బాల్య వివాహాలను నియంత్రించడంతోపాటు బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దడంలో స్కోప్ సంస్థ కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి కోరారు. స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంస్థ ఛైర్మన్ బండి సాయన్నగౌడ్ అధ్యక్షతన మ